క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొండపి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ జి.హర్షిద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నామని, దీని కారణంగా కొండపి టౌన్, నెన్నూరుపాడు, ఇలవర, కట్టవారిపాలెం, జాల్లపాలెం, పెదకండ్లగుంట, తాటాకులపాలెం, చిన్నకండ్లగుంట, దాసిరెడ్డిపాలెం, మిట్టపాలెం, అనకర్లపూడి, రేగలగడ్డపాలెం, ముప్పరాజుపాలెం, పోలిరెడ్డిపాలెం, మూగచింతల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

టంగుటూరు: టంగుటూరు సబ్ స్టేషన్, 33/11 కేవీ రాయవారిపాలెం, వెలగపూడి సబ్‌స్టేషన్ల పరిధిలోని 11 కేవీ ఫీడర్‌లో అన్ని గ్రామాలకు సబ్ స్టేషన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు నిలిపివేయనున్నామని టౌన్ ఏఈ రామకృష్ణ కోరారు.

సింగరాయకొండ: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో తాత్కాలిక మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ సాంబశివరావు తెలిపారు.

పామూరు: మండలంలోని వగ్గంపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ పరిదిలో నేడు శనివారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జిలాని తెలిపారు.

ఉన్నత ఆశయం లక్ష్యంగా చదవాలి

పీసీపల్లి: ఉన్నత ఆశయమే లక్ష్యంగా చదవాలని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుపల్లి జెడ్పీ హైస్కూల్లో ప్రతిభ పరీక్ష అనే అంశంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై విద్యార్థులతో మాట్లాడి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసచారి ఉపాధ్యాయుల నరసింహారావు, ఏసుబాబు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

కొండపి: బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు గడువును ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు దగ్గరలోని సచివాలయాలను సందర్శించి రేషన్ కార్డ్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ వివరాలతో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

- పార్టీలో పదవులు పొందిన నాయకులు
- అభినందనలు తెలిపిన కార్యకర్తలు

సీఎస్‌పురం (పామూరు):


ముత్యాల నారాయణరెడ్డి

జిల్లాలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా జనరల్ సెక్రటరీగా సీఎస్‌పురం మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన ముత్యాల నారాయణరెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగా జనరల్ సెక్రటరీగా నియమితులైన నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీబలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనం వెంకటరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పార్టీ టీయూసీ అధ్యక్షుడు మితికాల గురవయ్యలు, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీరెడ్డి, షేక్ బుజ్జి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు నారాయణరెడ్డికి అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ సెక్రటరీ యాక్టివిటిగా సుభాషిణి


సుభాషిణి

పామూరు: వైఎస్సార్ సీపీ జిల్లా సెక్రటరీ యాక్టివిటిగా మండల కేంద్రమైన పామూరుకు చెందిన గాయకవాడ సుభాషిణి నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. ఈసందర్భంగా జిల్లా యాక్టివిటి సెక్రటరీగా నియమితులైన సుభాషిణి మాట్లాడుతూ పార్టీని మళ్లీ గెలిపించుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తాం


నియోజవర్గ ఇన్‌చార్జి దద్దాలకు అభినందనలు తెలుపుతున్న నరసింహారావు

నరసింహారావు, అంజయ్యకు అభినందనలు..

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులుగా ఎంపికైన పదవి ఇచ్చినందుకు కొండ్రు నరసింహారావు, బత్తుల అంజయ్యకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొండ్రు రాణమ్మ, పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొరారెడ్డి, ఎంపీపీ అత్యల జెషన్యా, జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, పోలు జయరాం రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు భూమిరెడ్డి కొండారెడ్డి, సీ స్వప్న కుమారి, మండల సేవల అధ్యక్షులు మూల రాజశేఖర్ రెడ్డి, ముద్దపాడు ఎంపీటీసీ మూల నారాయణరెడ్డి, మురుగమ్మి సర్పంచ్ నల్లగంగుల శ్రీనివాస్ యాదవ్, ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, బలసాని మోహన్, తాళ్లూరి మరియమ్మ, డీ మహేష్, ఎస్ కొండారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

గాండ్లపర్తికి అభినందనలు..


జీ ఆదినారాయణరెడ్డి

హనుమంతునిపాడు: జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధికారి ప్రతనిధిగా వాలిచర్ల పంచాయతీకి చెందిన గాండ్లపర్తి అధినారాయణరెడ్డిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా పదివి వచ్చేందుకు సహకరించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, జిల్లా పార్టీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదురెడ్డికి, కనిగిరి నియోజిక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు, అభినందలు తెలిపారు. నమ్మకంతో పదవిని ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, మండల పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపి పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానన్నారు.

కొండపి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీరవసంత్ రావు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, మాజీ మంత్రి, పీఏసీ సభ్యుడు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నూరు శాతం ఫలితాల సాధనే లక్ష్యం

మద్దిపూడి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇనకొల్లు పిచ్చిరెడ్డి అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల శుక్రవారం వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అధ్యాపకులు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎంఈఓ రంగయ్య, ఎస్ఐ రమేష్‌బాబులు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. అనంతరం కూచిపూడికి చెందిన ఉపాధ్యాయుడు శివ కోటేశ్వరరావు కళాశాలలో ప్రథమ, ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.12 వేల నగదు బహూకరించారు.


పామూరులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్


మాట్లాడుతున్న ఎస్సై రమేష్‌బాబు

ప్రిన్సిపాల్ అల్లూరయ్య, యర్రమోతు శ్రీనివాసులు, రామాంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, వీరబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పామూరు: ఉన్నత విద్యతోనే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకోవచ్చని పామూరు, కనిగిరి, పీసీపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కే.రాజశేఖర్, రమణారెడ్డి, విజయశంకర్ అన్నారు. స్థానిక జీజేసీలో శుక్రవారం కళాశాల 47వ వార్షికోత్సవ సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందింపజేశాయి. కార్యక్రమంలో రిటైర్స్ ప్రిన్సిపాల్ రహమాన్, అధ్యాపకులు జే.సురేష్‌రెడ్డి, గుత్తి రమణయ్య, దుర్గా ప్రసాద్, రాధిక, జబీనాహసన్, జీహెచ్ఎస్ హెచ్ఎం ఎం.రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యకు పరిష్కారం చూపండి

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలం వావిలేటిపాడు-2 వీఓఏగా విధులు నిర్వహిస్తున్నానని, రెండు నెలల క్రితం ముందస్తు సమాచారం లేకుండా తనను అర్థాంతరంగా విధుల నుంచి తొలగించారని, రోజూ స్త్రీనిధి విషయమై గ్రూపు సభ్యులను తమ ఇంటిపైకి పంపిస్తూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ వావిలేటిపాడు గ్రామానికి చెందిన సుకన్య మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేసింది. సుకన్య మాట్లాడుతూ తనను విధుల నుంచి ముందస్తు సమాచారం లేకుండా తొలగించారన్నారు. తర్వాత ఒక ప్రభుత్వ ఉద్యోగి భార్యకు విధులు అప్పగించారని ఆరోపించింది. ఆమె గ్రూపు సభ్యుల వద్దకు వెళ్లి తనపై అసత్య ప్రచారం చేస్తోందని సుకన్య ఆరోపిస్తోంది. వాస్తవానికి తనను విధుల నుంచి ఆపే సమయానికి స్త్రీనిధి డబ్బులు 3.50 లక్షల రూపాయలు బకాయి ఉందన్నారు. ఈ ప్రకారం గ్రూపు సభ్యులు కూడా చెల్లించాలని ఒప్పుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో 13 లక్షల రూపాయలు చెల్లించాలని ఉందని, తాను పూర్తిగా చెల్లించినప్పటికీ అప్పటి ఏపీఎం, సీసీలు తప్పుగా నమోదు చేశారని ఆరోపించింది. తన వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని, అందుకు అవసరమైన రికార్డు కూడా ఉన్నట్లు చెప్పారు. గ్రూపు సమావేశం ఏర్పాటు చేసి తన సమస్యకు పరిష్కారం చూపి తనను వీఓఏ బాధ్యతల నుంచి తప్పించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశానని ఆమె వివరించారు. దీనిపై ఏపీఎం జయరాజ్‌ను వివరణ కోరగా మండలంలో సుమారు 1.30 కోట్ల రూపాయల స్త్రీనిధి బకాయిలు ఉన్నాయని, గత సంవత్సరం నుంచి సభ్యులకు ఎవ్వరికి స్త్రీనిధి రుణాలు ఇవ్వలేదన్నారు. దీంతో ప్రభుత్వం స్త్రీనిధి రుణాల వసూలు కోసం ముగ్గురు సభ్యులతో కమిటీ వేశారని, ప్రస్తుతం కమిటీ సభ్యులు స్త్రీనిధి రుణాల వసూలుకు కృషి చేస్తున్నారన్నారు. సోమవారం ఏపీ కళ్యాణ్ ఆధ్వర్యంలో గతంలో పనిచేసిన అధికారులతో సమావేశం నిర్వహించి సుకన్య సమస్య పరిష్కరిస్తానని వివరించారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్


మాట్లాడుతున్న జడ్జి భరత్‌చంద్ర

కనిగిరిరూరల్: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మార్చి 8న నిర్వహిస్తున్నట్లు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కే భరత్‌చంద్ర అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బందికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్‌చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కేసులు పరిష్కరించుకునే విధంగా పోలీసులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 11.03.2025న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువున తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.03.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

మేదరమెట్ల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ నాగేంద్ర | ఫోన్ నెం. 9030006561

1 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : (1). శ్రీ అదుసుమల్లి వెంకట నరసయ్య (ఋణగ్రహీత), తండ్రి: సుబ్బారావు, ఇంటి డి.నెం. 9-12, 9వ వార్డు, మేదరమెట్ల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523212. (2). శ్రీమతి అదుసుమల్లి శివ నాగ మల్లేశ్వరి(సహ-ఋణగ్రహీత), భర్త: వెంకట నరసయ్య, ఇంటి డి.నెం. 9-12, 9వ వార్డు, మేదరమెట్ల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523212.
డిమాండ్ నోటీసు తేది : 25.09.2024, స్వాధీనత నోటీసు తేది: 11.12.2024
బకాయి మొత్తం: రూ. 20,06,905 (అక్షరాల ఇరవై లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
బాపట్ల జిల్లా, కొరిసపాడు మండలం, మేదరమెట్ల, బొడ్డువానిపాలెం, మేదరమెట్ల గ్రామ సర్వే నెం. 595, పాత డోర్ నెం. 9-147, కొత్త డోర్ నెం. 16-102, శ్రీ అదుసుమల్లి వెంకట నరసయ్య మరియు శ్రీ అదుసుమల్లి శివ నాగ మల్లేశ్వరి గారికి చెందిన 70.83 చ॥గ॥ లేదా 59.22 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (క్రింద & మొదటి అంతస్తు) యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: గంధంశెట్టి వెంకటేశ్వర్లుతో గల ఉమ్మడి ప్రహరీ గోడ, తూర్పు: కర్నాటి పార్థసారథి యొక్క ఇల్లు, పడమర: పల్లేటి సుజాత గారి ఇల్లు, దక్షిణం: బజారు.
రిజర్వు ధర: రూ. 22,85,000/- | ధరావత్తు: రూ. 2,28,500/- | బిడ్ పెంపుదల: రూ. 22,850/-

చీరాల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ యహోషువ తెల్ల | ఫోన్ నెం. 9502197250

2 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీమతి. జంజనం వెంకటేశ్వరి (ఋణగ్రహీత), చిరునామా-1: భర్త: మురళీ కృష్ణ, లక్ష్మి ఐరన్ & సిమెంట్స్ షైప, వాడరేవు బస్టాప్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523157. చిరునామా-2: మెస్సర్స్. నందిని ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రైయిటర్: శ్రీమతి. జంజనం వెంకటేశ్వరి, అభిరుచి రెస్టారెంట్ దగ్గర, క్లాక్ సర్కిల్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523155. (2). శ్రీ. జంజనం మురళీ కృష్ణ (హామీదారు), చిరునామా-1: తండ్రి జంజనం చలపతి రావు, హెచ్ నెం.21-1-28, ఆంధ్ర రత్న రోడ్డు, కార్ స్టాండ్ ఎదురుగా, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523157. చిరునామా-2: మెస్సర్స్. నందిని ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రైయిటర్: జంజనం వెంకటేశ్వరి, అభిరుచి రెస్టారెంట్ దగ్గర, క్లాక్ సర్కిల్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523155.
డిమాండ్ నోటీసు తేది: 27.08.2024 స్వాధీనత నోటీసు తేది: 27.11.2024
బకాయి మొత్తం: రూ. 10,56,675 /- (అక్షరాల పది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, అక్కయ్యపాలెం పంచాయతీ, లక్ష్మీపురం, జాండ్రపేట డొంక, ప్లాట్ నెం.1, సమీప డి.నెం.6-115, సర్వే నెం. 71/8 లో శ్రీమతి జంజనం వేంకటేశ్వరి, భర్త: జంజనం మురళీ కృష్ణ పేరున గల 408.25 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి & ఇండస్ట్రీ షెడ్ యావత్తు. హద్దులు: తూర్పు: సజ్జమోజు బాల శంకరరావు మొ॥ వారి ప్లాట్ నెం.2 మరియు 4 – 71.06 అ॥లు, పడమర: కొల్లా రత్తయ్య – 66.06 అ॥లు, ఉత్తరం: డొంక – 52.00 అ॥లు, దక్షిణం: సోనా పోరంబోకు – 54.06 అ॥లు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2595/2015 తేది 03.06.2015)
రిజర్వు ధర: రూ. 23,08,000/- | ధరావత్తు: రూ. 2,30,800/- | బిడ్ పెంపుదల: రూ. 23,080/-

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ రాజీవ్ చక్రవర్తి | ఫోన్ నెం. 8210009657

3 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1). శ్రీ పొనం వెంగయ్య, తండ్రి. పి. జయరాములు, 22-4-11, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ మారకాటి హరి ప్రసాద్, తండ్రి. ఎమ్. వెంకటేశ్వర్లు, 5-5-69, వెంకపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా. 3) శ్రీ షేక్ రఫీ, తండ్రి: షేక్ నమదాని, 11-2-138, కొత్తపేట, కందుకూరు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది: 16.03.2022 స్వాధీనత నోటీసు తేది: 05.10.2024
బకాయి మొత్తం: రూ. 12,43,089/- (అక్షరాల పన్నెండు లక్షల నలభై మూడు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం.1: ఐటమ్ నెం.1 (ప్లాట్ నెం.2 & 3) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్‌ఓ, మహదేవపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 2 మరియు 3, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 191 6/9 చ॥గ॥ లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి: షేక్ నమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.9, పడమర : 20 అ॥ల బజార్, ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.4.
ఐటమ్ నెం.2 (ప్లాట్ నెం.5) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్‌ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.5, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 63 8/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ నమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 12, విస్తీర్ణం 19.02 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 6, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.3 (ప్లాట్ నెం.6) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్‌ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.6, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 42 5/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ నమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.13, విస్తీర్ణం 19.02 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.5, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7, విస్తీర్ణం 20 అ॥లు.
ఐటమ్ నెం.4 (ప్లాట్ నెం.27) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్‌ఓ, మహదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 27, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 192 5/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ నమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 40, విస్తీర్ణం 38.06 అ॥లు, దక్షిణం: 20 అ॥ల బజార్, విస్తీర్ణం 45 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 38.06 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 28, విస్తీర్ణం 45 అ॥లు. మొత్తం స్థలం విస్తీర్ణం 490.63 చ॥గ॥. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 6152/2015 తేదీ 28.12.2015) (లాటిట్యూడ్: 15.212243, లాంగిట్యూడ్: 79.921372)
రిజర్వు ధర: రూ. 9,39,000/- | ధరావత్తు: రూ. 93,900/- | బిడ్ పెంపుదల: రూ. 9,390/-

4 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీ ఊరగుంట శ్రీను, తండ్రి. వి. పాండురంగా రావు, డి.నెం. 278, గోపాల్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ చిమట కోటేశ్వర రావు, తండ్రి. సిహెచ్. కొండయ్య, డి.నెం.1-34, పాత సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ కొట్టె జాలయ్య, తండ్రి. కె. నరసింహా రావు, డి.నెం. 1-133, పాత సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. డిమాండ్ నోటీసు తేది: 07.03.2024 స్వాధీనత నోటీసు తేది: 05.10.2024
బకాయి మొత్తం: రూ. 10,11,468/- (అక్షరాల పది లక్షల పదకొండు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 99, సర్వే నెం. 492/1 వద్ద గల 206 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ చిమట కోటేశ్వర రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : పంట కాల్వ, విస్తీర్ణం 35.6 అ॥లు, పడమర : ప్లాట్ నెం. 90 యొక్క స్థలం, విస్తీర్ణం 35 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 98 యొక్క స్థలం, విస్తీర్ణం 56.6 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.100 యొక్క స్థలం, విస్తీర్ణం 35.6 అ॥లు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.5443/2008 తేది 15.04.2018) (లాటిట్యూడ్: 15.2402N, లాంగిట్యూడ్: 80.0373E).
రిజర్వు ధర: రూ. 2,81,000/- | ధరావత్తు: రూ. 28,100/- | బిడ్ పెంపుదల: రూ. 2,810/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 59, సర్వే నెం. 498-ఎ 1సి మరియు 491/1 వద్ద గల 269 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొట్టె జాలయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 45 యొక్క స్థలం, విస్తీర్ణం 39 అ॥లు, పడమర : బజార్, విస్తీర్ణం 39 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.58 యొక్క స్థలం, విస్తీర్ణం 59.9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 60 మరియు 61 యొక్క స్థలం, విస్తీర్ణం 59.9 అ॥లు. (లాటిట్యూడ్: 15.2403N, లాంగిట్యూడ్: 80.0370E).
రిజర్వు ధర: రూ. 3,52,000/- | ధరావత్తు: రూ. 35,200/- | బిడ్ పెంపుదల: రూ. 3,520/-

5 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) మెస్సర్స్ శ్రీ మహాలక్ష్మి సీడ్స్, ప్రొప్రైయిటర్ : గోరంట్ల అరుణ, సర్వే నెం. 1127 – 1, టంగుటూరు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523274. 2) శ్రీమతి గోరంట్ల అరుణ, భర్త. గోరంట్ల శ్రీనివాసులు, డోర్ నెం. 3-584, చిరికూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా-523274.
డిమాండ్ నోటీసు తేది: 12.07.2024 స్వాధీనత నోటీసు తేది: 07.10.2024
బకాయి మొత్తం: రూ. 75,81,848/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ప్రకాశం జిల్లా, ఒంగోలు యస్ఆర్‌ఓ, టంగుటూరు గ్రామం మరియు మండలం, పవిడి ఆర్గానిక్ ఫార్మ్స్ దగ్గర, సర్వే నెం. 1127/1 నందు ఎ. 6.97 సెంట్లులో ఎ. 1.31 సెంట్లులో ఎ. 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు స్థలంలోని భూమి మరియు ఎసి షీట్ గోడౌన్ నిర్మాణంతో ఉన్న మెస్సర్స్ శ్రీ మహాలక్ష్మి సీడ్స్, ప్రొప్రైయిటర్ : గోరంట్ల అరుణ గారికి చెందినది. హద్దులు: తూర్పు : పోతుల నరసింహారావు గారి భూమి, ఇందులో 86 అ॥లు 5.1/2 అంగుళములు, పడమర : సర్కార్ డొంక, ఇందులో 86 అ॥లు 5.1/2 అంగుళములు, ఉత్తరం : టెవి సుబ్బరత్నమ్మ గారి భూమి, ఇందులో 201 అ॥లు 11.1/2 అంగుళములు, దక్షిణం: కొమ్ము నరసింహం గారి భూమి, ఇందులో 201 అ॥లు 11.1/2 అంగుళములు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.8380/2019, తేది 27.09.2017)(లాటిట్యూడ్: 15.331359, లాంగిట్యూడ్: 80.040472).
రిజర్వు ధర: రూ. 39,26,000/- | ధరావత్తు: రూ. 3,92,600/- | బిడ్ పెంపుదల: రూ. 39,260/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు- బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 05.02.2025, స్థలం: ఒంగోలు
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు


వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న దద్దాల, నేతలు

కనిగిరిరూరల్: కనిగిరి మున్సిపాలిటీలోని 5వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ యర్రబల్లి దేవరాజ్ వివాహ వేడుకలు శుక్రవారం కనిగిరిలో ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హైజరై నూతన వధువరులు దేవరాజ్, సుజాతలను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, నాయకులు సూరసాని మోహన్ రెడ్డి, అవుల భాస్కర్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకట రత్నం, డాక్టర్ రసూల్, జీ బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, అన్ని వార్డుల కౌన్సిలర్లు, ఎంపీపీ డీ ప్రకాశం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ ఎస్ రంగనాయకులరెడ్డి, మహిళా నాయకులు ఆర్ ప్రశాంతి శ్రీను, తమ్మినేని సుజాతరెడ్డి, దేవకి సత్యవతి, నాగమణి, నాగూర్‌బీ, భారతి, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయులు ఆనందం దంపతులు


విద్యార్థినికి స్కాలర్‌షిప్, బ్యాగ్‌ను పంపిణీ చేస్తున్న కమిషనర్ చంద్రుడు

సీఎస్‌పురం (పామూరు): గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఎంతోమందిని ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దిన అంగలకుర్తి ఆనందం, నవమణి దంపతులు ఎంతో ఆదర్శప్రాయులని రాష్ట కార్మికశాఖ కమిషనర్ గంధం చంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల గ్రామంలో దివంగత ఆనందం, నవమణిల సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా గంధం చంద్రుడు మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ముఖ్య కార్యదర్శి అంగలకుర్తి విద్యాసాగర్ తల్లిదండ్రులైన అంగలకుర్తి ఆనందం, నవమణి సేవలు మరువలేనివన్నారు. గోవా ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యాసాగర్ తల్లిదండ్రులు అరివేములలోనే ఉంటూ నాడే విద్యాభివృద్ధికి కృషిచేశారని చెప్పారు. ప్రభుత్వ విశ్రాంత ముఖ్యకార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను తెలియజేయడానికే గ్రామానికి ఐఏఎస్ అధికారులను తీసుకువచ్చి వివరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆనందం, నవమణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో పదిలో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5 వేల వంతున స్కాలర్‌షిప్, బ్యాగులు, ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజు, సర్పంచ్ ఎస్.రాధారుక్మిణమ్మ, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి.సుప్రజ, ఎ.నిత్యభూషణం, ఎ.పటేల్, కే.కల్యాణ్, జె.సి.రమణారెడ్డి, పి.ఆల్బర్ట్ మ్యాథ్యూ, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

టంగుటూరు: వాహనదారులు అధిక లోడుతో ప్రయాణించే సమయంలో నిబంధనలు పాటించాలని ఎంవీఐ కిరణ్ ప్రభాకర్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా టంగుటూరు లారీ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా రవాణాశాఖ అధికారి సుశీల ఆదేశాల మేరకు డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కర్రల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్, అధిక లోడుతో సరుకు రవాణా చేస్తున్న లారీ, ట్రాక్టర్ యజమానులకు రహదారిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. లారీ అసోసియేషన్ వ్యవస్థాపకుడు నాగేశ్వరరావు, రవాణ శాఖ అధికారులు సురేంద్ర ప్రసాద్, భాస్కర్‌రావు, ధర్మేంద్ర, భానుప్రకాష్ పాల్గొన్నారు.

పథకాలతో రైతులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

జరుగుమల్లి (సింగరాయకొండ): ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూర్చేలా కృషి చేయాలని ఏఓ పి.యుగంధర్‌రెడ్డి అన్నారు. జరుగుమల్లి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మండలంలో 177 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం లేదని, 34 మంది రైతులకు కేవైసీ లేదని, వీరికి ప్రభుత్వ పథకాలు రావాలంటే ఈ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం, ఏఏఓ శ్రీలేఖ పాల్గొన్నారు.


ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన

హనుమంతునిపాడు: జాగ్రత్తలు తీసుకుంటే ఫ్లోరోసిస్ వ్యాధిని నివారించవచ్చని జిల్లా ఫ్లోరోసిస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్ పేర్కొన్నారు. ఫ్లోరోసిస్ లక్షణాలు, వ్యాధి సోకే విధానంపై హెచ్ఎంపాడు కేజీబీవీ, కొండారెడ్డిపల్లి, దాసరిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేసి ఫ్లోరోసిస్ రోగుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచినీటిని శుద్ధి చేసిన తాగాలన్నారు. బోర్ల నుంచి వచ్చే నీటిలో ఎక్కువగా ఫ్లోరైడ్ శాతం ఉంటుందన్నారు. ఎన్పీడీసీడీ కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దార్ల సందీప్‌కుమార్, సీహెచ్ఓ చెన్నయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చు

సింగరాయకొండ: ప్రకృతి వైపరీత్యాలు, నదులు, చెరువులు, కుంటల్లో ప్రమాదానికి గురైన వారిని తగిన జాగ్రత్తలు పాటించి రక్షించుకోవచ్చని ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ తెలిపారు. జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కనుమళ్ల చెరువులో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులో మునిగినప్పుడు వారిని ఏ విధంగా ఒడ్డుకు చేర్చాలి, తర్వాత సీపీఆర్ ద్వారా వారిని ఏ విధంగా రక్షించుకోవాలో అర్థమయ్యే రీతిలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.మాధురి, తహసీల్దార్ టి.రవి, సర్పంచ్ ఎం.ఇందిరాదేవి, కనుమళ్ల పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మీరావలి గంధ మహోత్సవం


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: మండలంలోని చినఇర్లపాడులో హజరత్ నాగూర్ మీరావలి స్వామి 23వ గంధ మహోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. హజరత్ వారి ఉరుసు మహోత్సవం పురస్కరించుకుని దర్గాను విద్యుత్ దీప, పూల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. కుల, మత వర్గాల కతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి జెండా పట్టణ పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగించారు. దర్గాలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ ప్రత్యేక పూజలు చేసి నియమనిష్టలతో హజరత్ వారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పీ అమర్, సికేరా పాష్, మాజీ కౌన్సిలర్ ఎస్ నాయబ్ రసూల్, నాయకులు ఆర్ఎం ఎస్ మౌలాలి, చిన్న బాషా, పెద్ద బాషా, పీ హుస్సేన్, ఎల్ఐసీ నారయణ, సమద్, నాయబా, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ


శివాలయ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టిస్తున్న భక్తులు

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెంలో కొలువైన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థాన నూతన జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం బ్రహ్మశ్రీ స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో, పూజా కార్యక్రమాలు కొల్లిపర్ల మోహనరావు నేతృత్వంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కలశాలతో గ్రామోత్సవం నిర్వహించి బెజవాడ సుబ్బరత్నమ్మ, బెజవాడ హరిబాబు, రాజకుమారి సహకారంతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ, రాత్రికి కళ్యాణ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.